

బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి

# ఘనంగా గండ్ర జన్మదిన వేడుకలు

కృష్ణకాలనీ/ గణపురం, మే 5 : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం భూపాలపల్లి పట్టణం, గణపురం మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మంజూర్‌నగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, కౌన్సిలర్లు మేకల రజితా మల్లేశ్, నూనె రాజుపటేల్, జక్కం రవికుమార్, మంగళపెల్లి తిరుపతి, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, కో ఆప్షన్ మెంబర్ బేతోజు వజ్రమణి, నాయకులు బీబీ చారి, బానోత్ జుమ్ములాల్, సింగనవేణి చిరంజీవియాదవ్, బండారి రవి, దేవేందర్, మోకిడి అశోక్, దొంగల శంకర్, గొగు మల్లయ్య, లట్ట రాజాబాబు, రాములు యాదవ్, బాలరాజు, కరీం, ఐలయ్య, మోతె రాజు, దుండ్ర కుమార్‌యాదవ్, పోలవేణి అశోక్, మామిడి కుమార్, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, దుగ్యాల కిషన్‌రావు, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, నా యకులు రఘుపతి, యుగేంద్రాచారి, శ్రీకాంత్ పటేల్, రాకేశ్, పోలవేణి మహేందర్, రామకృష్ణ, కొల్లోజు దిలీప్ కుమార్, మహి ళా నాయకులు తిరుతపమ్మ, స్వప్న, పుష్ప పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చిలో గండ్ర జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యూత్ నాయకులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్ పాస్టర్ కనకరత్నంతో ప్రత్యేక ప్రార్థనలు చేయించి భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అర్బన్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, నాయకులు గమళ్ల ప్రేమ్ కుమార్, దేవర ముత్తు పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధి సాంబమూర్తి ఆలయంలో మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూజా కార్యక్రమంలో పాల్గొనగా ఆలయ పూజారి హరి రఘుకుమార్‌శర్మ గండ్ర పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ మద్దతుగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ-2 చెన్నూరి రమాదేవీ మధూకర్, మాజీ సర్పంచ్ నడిపెల్లి మ ధుసూదన్‌రావు, మాజీ ఉప సర్పంచ్ రజియా, సీనియర్ నాయకులు కోల రవి, మండల యూత్ అధ్యక్షుడు మోత్కూరి పవన్, పార్టీ ప్రధాన కార్యదర్శి దొగ్గెల సుధాకర్, మహిళా గ్రామ అధ్యక్షురాలు పోనగంటి ప్రమీల, వార్డు మాజీ సభ్యులు ఎండీ అంజద్ పాషా, పొనగంటి సదయ్య, నాయకులు శంకర్, వడ్ల నారాయణ, దోడె బాబు, ఈర్ల రాజు, చీటీ కృష్ణ, బోళ్ల సతీశ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



గణపురం : ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

# గాలివాన బీభత్సం

- ఉరుములు, మెరుపులతో రాళ్ల వాన
- ములుగు జిల్లాలోని పలు మండలాల్లో విరిగిపడిన చెట్లు
- నిలిచిన విద్యుత్ సరఫరా
- కొనుగోలు కేంద్రాల్లో బిక్కుబిక్కుమంటూ గడిపిన రైతులు
- పలు చోట్ల నేలకొరిగిన వరిపంట

ఏటూరునాగారం/తాడ్వాయి/ మంగపేట, మే 5 : ములుగు జిల్లాలో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. సుమారు గంటన్నరకుపైగా ఉరుములు, మెరుపులు భయం పుట్టించాయి. పలు చోట్ల రాళ్లవాన పడింది. గాలి వానకు ఏటూరునాగారం మండలం ముత్యాలమ్మ గుడి మార్గంతో పాటు అంబేద్కర్‌నగర్‌లో చెట్లు విరిగి కరెంటు తీగలపై పడడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గంటన్నర పాటు కురిసిన వానకు రోడ్లు, ఇండ్ల ఆవరణలోకి వరద చేరింది. చిన్నబోయిపల్లి క్రాస్ రోడ్డు ప్రాంతంలో రాళ్ల వాన కురిసింది. విద్యుత్ తీగలు తెగిపోవడంతో సిబ్బంది చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. తాళ్లగడ్డలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రాళ్ల వాన కురిసింది. రైతులు ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పారు. పిడుగులు పడుతుండడతో కొనుగోలు కేంద్రం వద్ద రైతులు బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీశారు.

తాడ్వాయి మండలం దామరవాయిలో మధ్యాహ్నం మోస్తరు వాన పడింది. చేతికొచ్చిన వరి పంట నేలకొరగగా, కాటాపురం, మంగపేట దారిలో భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పలగడ్డ గొత్తికోయగూడెంలో గాలివానకు ఇంటి గోడలు కూలిపోయాయి. పంట నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

మంగపేట మండలం కోమటిపల్లిలో కురిసిన వడగండ్ల వానకు 60 ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. అలాగే మండలంలో చెట్ల కొమ్మలపై విద్యుత్ తీగలు తెగిపడడంతో రాత్రి వరకూ కరెంట్ సరఫరా పునఃరుద్ధరించలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వడ్లపై టార్పాలిన్ షీట్లు కప్పి తడువకుండా జాగ్రత్త పడ్డారు.



ఏటూరునాగారం : ధాన్యంలోకి చేరిన నీటిని చూపుతున్న రైతు



తాడ్వాయి : దామరవాయిలో నేలకొరిగిన వరిపంట



మంగపేట : కోమటిపల్లిలో కురుస్తున్న వడగండ్ల వాన



ఏటూరునాగారం : రోడ్డుపై నిలిచిన నీరు

# పిడుగు పాటుకు రైతు మృతి



బుల్లయ్య (ఫైల్)

ఏటూరునాగారం, మే 5 : మండల కేంద్రానికి చెందిన రైతు బాస బుల్లయ్య(40) ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై మృతి చెందగా అతని కుమారుడు శివకుమార్ గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. బుల్లయ్య రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి సాగు చేస్తున్నాడు. కోసిన మిర్చిని ఓడవాడ శివారులోని జంపన్నవాగు అవతలి వైపు ఉన్న ఇసుకలో ఎండబెట్టాడు. కాగా, ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభం కావడంతో కుమారుడు శివను వెంట పెట్టుకుని మిర్చిపై టార్పాలిన్ షీట్లు కప్పేందుకు వెళ్లాడు. వాగు వద్దకు వెళ్లగానే పిడుగు పడింది. దీంతో బుల్లయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న కుమారుడు శివకుమార్ చేతికి గాయమైంది. తండ్రి కుప్ప కూలి పోవడంతో ఏం చేయాలో తెలియక వెంట ఉన్న టార్పాలిన్ షీట్‌ను మృతదేహంపై కప్పి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలిపాడు. మృతుడికి భార్య రమ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**

పిడుగుపాటుతో మృతి చెందిన బాస బుల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. రైతు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, చెన్న రాంబాబు, చిప్ప నాగరాజు, పెద్దబోయిన శ్రీనివాస్, ముస్తఫా ఉన్నారు.



మృతుడి భార్య, పిల్లలతో మాట్లాడుతున్న లక్ష్మీ నర్సింహారావు

# పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్

- ఎలాంటి పొరపాట్లకు తావుండొద్దు
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

కృష్ణకాలనీ, మే 5 : ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని భూపాలపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా సూచించారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న కమిషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈవీఎం, వీవీ ప్యాట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తిచేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ అమర్చాలన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు కమిషనింగ్ ప్రక్రియను, సీల్ వేసే విధానాన్ని గమనించాలన్నారు. సోమవారం వరకు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

**ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్**

భూపాలపల్లి రూరల్ : పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్న ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు ధ్రువీకరించేందుకు గెజిటెడ్ అధికారులను అందుబాలో ఉంచినట్లు భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ఆదివారం భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అర్జీ పెట్టుకున్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 8 వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు తదితరులున్నారు.



కృష్ణకాలనీ : కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

# సామాన్యుల నడ్డి విరిచిన బీజేపీ

టేకుమట్ల, మే 5 : నిత్యావసర ధరలు పెంచి మోదీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, రామకృష్ణాపూర్(వీ), వెంకట్రావ్‌పల్లి, టేకుమట్ల, వెలిశాల, అంకుషాపూర్, రాఘవారెడ్డిపేట, కుందనపల్లి, వెల్లంపల్లి గ్రామాల్లో ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు చెప్పే మాటలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, గాజర్ల అశోక్ పాల్గొన్నారు.

## పోలైన 423 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

భూపాలపల్లి రూరల్, మే 5: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో మొదటి రోజు 423 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 2,245 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం నమోదు చేసుకున్నారన్నారు. ఈ నెల 8 వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

గణపురం, మే 5 : ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో వారు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలు, శిల్ప సంపదను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అర్చకులు ముసునూరి నరేశ్ వారికి ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సన్మానించారు.

# బీఎస్పీకి సామూహిక రాజీనామాలు

కాటారం, మే 5 : బీఎస్పీ పార్టీకి మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి అట్టెం రమేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు రాకేశ్, జిల్లా కోశాధికారి రాజన్న, ముఖ్య నాయకులు సామూహికంగా రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమేశ్ మాట్లాడారు. బీఎస్పీ మహానీయుల భావజాలంతో ఏర్పడిన గొప్ప పార్టీ అని, తమకు గుర్తింపు ఇచ్చిన పార్టీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో మల్హర్ మండల అధ్యక్షుడు గుగిల్ల రాజ్‌కుమార్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి మౌలానా, కాటారం అధ్యక్షుడు బీరెల్లి మహేశ్, మహదేవపూర్ మండల నాయకులు మంచినీళ్ల శ్రీకాంత్, మహేశ్, అఖిల్, గారెపల్లి అధ్యక్షుడు మారపాక జీవరత్నం ఉన్నారు.

# ముగిసిన ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, మే 5 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్, ఇంటర్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు ఆదివారం ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 25 మంది విద్యార్థులకు 21 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

# అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

కాళేశ్వరం, మే 5 : కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ తనిఖీలు నిర్వహించారు. సిరొంచ నుంచి కాళేశ్వరం వస్తున్న అంబటిపల్లికి చెందిన అంజి వద్ద రూ.2.94 లక్షల నగదు గుర్తించారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ప్రతిరోజూ తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency : **16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending cases

| SI No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL | FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST. | Case is under investi-gation. | U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct. |
| 2) | Not Applicable | FIR NO.53 OF 2024 Police Station:DUM-MUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT | Case is under investi-gation. | U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and vio-lated Model Code of conduct. |

(B) Details about cases of conviction for criminal offences

| SI No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-
**MALOTH KAVITHA**

# ఎంపీగా కవితను గెలిపించుకోవాలి

మంగపేట, మే 5: బీఆర్ఎస్ మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లి, దోమెడ, రాజుపేట, వాడగూడెం, మల్లూరు, నర్సింహసాగర్, తిమ్మంపేట, కొత్తపేట, బోర్‌నర్సాపూర్ గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బూటకపు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజల ను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ విధానాలను కార్యకర్తలు ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి కవిత కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గోదావరి కరకట్ట నిర్మాణానికి ఎంపీగా కవిత అనుమతులు సాధించి గత ప్రభుత్వ హ యాంలో నిధులు మంజూరు చేయించిందని తెలిపారు. సమావేశంలో మండల ప్ర ధాన కార్యదర్శి రాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, నాయకులు నర్సింహారావు, నరేందర్, నాగ రమేశ్, మల్లూరు చైర్మన్ ముకుందం, డైరెక్టర్లు నర్ర శ్రీధర్, బాబూరావు, శ్యామ్‌బాబు, శంకర్, రా జేందర్, సంతోష్, సమ్మయ్య, ధనలక్ష్మి, సరోజన, శ్రీహరి, శ్రీను, శ్రీనివాస్, ప్రవీ ణ్, సుకుమార్, గౌస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

# దేవాదుల పంపు హౌస్ సబ్ స్టేషన్‌లో చోరీ

కన్నాయిగూడెం, మే 5 : మండంలోని దేవాదుల పంపు హౌస్ వద్ద ఉన్న 220 కేవీ సబ్ స్టేషన్‌లో చోరీ జరిగినట్లు ఎస్సై సురేశ్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈ నెల 3న గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో సబ్ స్టేషన్‌కు వచ్చి కత్తులతో బెదిరించి రాగి తీగలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై సబ్‌స్టేషన్ సిబ్బంది ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల వివరాలు తెలిసిన వారు సమాచారమిస్తే రూ.10వేల నజరానా ఇవ్వనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఓటర్లు ప్రలోభాలకు లొంగొద్దు

టేకుమట్ల, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ దీరజ్ సింగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటు అమ్ముకోవడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 171(బి) ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. కార్యక్రమంలో అసిసెట్టంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్‌రావు, నయీం, నోడల్ అధికారి శైలజ, ఆర్ఐ సంతోష్ పాల్గొన్నారు.

## వన్యప్రాణులను చంపడం నేరం

కాటారం, మే 5 : అటవీ జంతువులను చంపడం చట్టరీత్యా నేరమని, అందుకు కఠిన శిక్షలుంటాయని ఎస్సై అభినవ్ అన్నారు. మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో కాటారం డీఎస్పీ ఆదేశాల మేరకు అటవీ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గ్రామస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అటవీ జంతువులను వేటాడేందుకు గ్రామ శివారు, అటవీ ప్రాంతాల్లో విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తున్నారని, దీని వల్ల మూగ జీవాలే కాకుండా మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయన్నారు. పొలాలు, అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


# రాజకీయ మోసకారి కడియం

- బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్

కృష్ణకాలనీ, మే 5 : ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి పార్టీల అధినేతలకు వెన్నుపోటు పొడుస్తూ స్వలాభం కోసం మోసాలు చేస్తున్నాడని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించి మోసకారి కడియంకు బుద్ధి చెప్పాలన్నారు. గుంటూరు వాసి తన కూతురైన కావ్యకు టికెట్ ఇప్పించుకొని, కాంగ్రెస్ కోసం కష్టపడిన అనేకమంది దళిత నాయకులను మోసం చేసిన నీచుడన్నారు. తనను గెలిపిస్తే మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరిస్తానని, భూపాలపల్లికి రైల్వే లైన్, ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకువస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మహదేవపూర్/గణపురం/భూపాలపల్లి రూరల్, మే 5 : పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఆదివారం పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1989-90, గణపురం మండలం బుద్ధారం జడ్పీ ఉన్నత పాఠశాల 2006-07, భూపాలపల్లి పరిధి జంగేడు శ్రీ వివేకానంద స్కూల్ 1998-99 పదో తరగతి విద్యార్థులు ఒక్కచోట చేరి తాము చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. మహదేవపూర్‌లో జరిగిన కార్యక్రమంలో పూర్వవిద్యార్థి, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, రమేశ్‌రెడ్డి, పెండ్యాల మనోహర్, కారెంగల శ్రీనివాస్, ఓడేటి రవీందర్‌రెడ్డి, నర్సెన కృష్ణ, పూసాల శ్రీనివాస్, బుద్ధారంలో ఉపాధ్యాయులు కిరణ్మయి, కుసుమ సురేశ్, దోమల శ్రీధర్‌బాబు, రాంమనోహర్, కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు విక్రమ్, అభిలాష్, రాజు, కబీర్, దేవేందర్, సురేశఖ, రాజేశ్వర్‌రావు, రాజేశ్, స్వామి, రాజు, అస్లాం, అనూష, వసంత, ఉమ, జంగేడులో ఉపాధ్యాయులు కే సంజీవరావు, డీ సంజీవరావు, శాంతికుమార్‌సింగ్, సుధాకర్, యాదగిరి, శివ, సంతోశ్‌రెడ్డి, రాజబాబు, స్వామి, ప్రసాద్‌రావు, సుధాకర్, కిరణ్, జుబేదా, విద్యార్థులు రమేశ్, శ్రీనివాస్, కిరణ్, సాంబయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : అభివాదం చేస్తున్న పూర్వ విద్యార్థులు

# ఎండ దెబ్బకు చేపలు మృతి

కాటారం, మే 5 : ఎండ తీవ్రతకు మండలం లోని రేగులగూడెం కొమ్ము సముద్రం చెరువులో చేపలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారం రోజుల నుంచి తీవ్రమైన వడగాలులు, ఎండ వేడిమికి చేపలు చనిపోయాయని, సుమారు రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు తూటి మనోహర్, డైరెక్టర్లు అన్నవేన సమ్మయ్య, చిన్న సమ్మయ్య, రవి, బొర్రకుంట రాజయ్య, గోరేమియా తెలిపారు. కలెక్టర్ స్పందించి చెరువు వద్ద బోర్ ఏర్పాటు చేస్తే చేపలను బతికించుకునే అవకాశం ఉందని, చిన్న కాళేశ్వరం నుంచైనా చెరువులోకి నీటిని వదులాలని కోరారు.



చనిపోయిన చేపలతో బాధితులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565